విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 147 | బుధవారం 30. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## 4 ఏళ్లు చదివితేనే లోకల్ రిజర్వేషన్

- సుప్రీంకోర్టు తీర్పు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణలో మెడికల్ ప్రవేశాల కోసం లోకల్ రిజర్వేషన్ పొందాలంటే వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలోనే చదివి ఉండాలనే నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచు కోవాల్సిందేనని తేల్చిచెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను



మిగతా 2లో..

## టీజీపీఎస్సీ పరీక్షల షెడ్యూల్ విడుదల

- అక్టోబర్ 24 నుంచి నవంబర్ 13 వరకు నియామక పరీక్షలు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇప్పటికే ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసిన కమిషన్.. తాజాగా పరీక్షల తేదీలను వెల్లడించింది. మొత్తం నాలుగు నియామక పరీక్షలను అక్టోబర్ 24 నుంచి నవంబర్ 13 వరకు నిర్వహించనుంది. అన్ని పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు స్పష్టం




మిగతా 2లో..

## రీ చార్జీలకు 30 రోజుల వ్యాలిడిటీ

- ఏడాదికి 13 నుంచి 12 రీఛార్జ్‌లకు తగ్గింపు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

మొబైల్ ప్రిపెయిడ్ వినియోగదారులకు ట్రాయ్ గుడ్ న్యూస్ చెప్పింది. 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు, అలాగే వాయిస్, మెసేజ్ మాత్రమే ఉండే ప్లాన్లు అందుబాటులోకి తీసుకురావాలని టెలికాం కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. టెలికాం వినియోగదారుల సెక్యూరిటీ (13వ సవరణ) నిబంధనలు, 2026ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీ రాఘవ్ చద్దా




మిగతా 2లో..

# తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రను ఒప్పించండి

- కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి..
- కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై చర్చ
- బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే అందించాం
- తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ౦152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు కృషి చేయాలి
- ఆ స్థాయిలో బ్యారేజ్ నిర్మిస్తేనే గ్రావిటీ ఆధారంగా ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు వీలు



# మరో తుగ్లక్ నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- టన్ను రూ.3,800 చొప్పున వచ్చే సింగరేణి బొగ్గును జెన్‌కోకు వద్దు
- టన్ను రూ.9,000కి వచ్చే విదేశీ బొగ్గు దిగుమతికి అంగీకరించడం.
- ఇదంతా ఎవరి ప్రయోజనం కోసం చేస్తున్నారు
- రాష్ట్ర ప్రజలు ఈ భారాన్ని ఎందుకు మోయాలని ప్రశ్నించారు.
- "దక్షిణ భారతంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు తెలంగాణలో ఉన్నాయి.
- ఏపీ, తమిళనాడు, మహారాష్ట్రలకు బొగ్గును సరఫరా చేసేది సింగరేణి సంస్థే.
- కేసీఆర్ ప్రభుత్వ పాలనలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో ద్వారా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించాం'

హైదరాబాద్: టన్ను రూ.3,800 చొప్పున వచ్చే సింగరేణి బొగ్గును జెన్‌కోకు వద్దని.. టన్ను రూ.9,000కి వచ్చే విదేశీ బొగ్గు దిగుమతికి అంగీకరించడం.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న మరో తుగ్లక్ నిర్ణయమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆం విమర్శించారు. ఇదంతా ఎవరి ప్రయోజనం కోసం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు ఈ భారాన్ని ఎందుకు మోయాలని ప్రశ్నించారు. "దక్షిణ భారతంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు తెలంగాణలో ఉన్నాయి. ఏపీ, తమిళనాడు, మహారాష్ట్రలకు బొగ్గును సరఫరా చేసేది సింగరేణి సంస్థే. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో ద్వారా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించాం" అని కేటీఆర్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.



## యువత సృజనాత్మకతకు బతుకమ్మ ఛాలెంజ్ వేదిక

- ఇన్ఫ్లుయెన్సర్లకు ప్రత్యేక పిలుపు
- యువ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం
- ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026లో భాగంగా ఇన్ఫ్లుయెన్సర్ల సమావేశం సోమవారం ఎఫ్‌డీసీ కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు ఆధ్వర్యంలో, ఇన్ఫ్లుయెన్సర్ జీలా అనిల్ సమన్వయంతో ఈ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ లక్ష్యాలు, పోటీ విధివిధానాలు, వివిధ విభాగాలు, పాల్గొనే విధానం తదితర అంశాలను ఇన్ఫ్లుయెన్సర్లకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం యువ కళాకారులు,



కంటెంట్ క్రియేటర్లు, ఫిల్మ్ మేకర్లను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్లు విస్తృతంగా భాగస్వాములు కావాలని సూచించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మ పండుగ విశిష్టతతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా పాలనకు సంబంధించిన సమాచారాన్ని సృజనాత్మక డిజిటల్ కంటెంట్ ద్వారా

మిగతా 2లో..




## ఖైరతాబాద్ ఖాళీ!

- అభ్యర్థుల వేటలో రాజకీయ పక్షాలు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఖాయమయింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు పోటీ పడనున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్యనే పోరు ఉండనుంది. త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదన్న లెక్కల్లో ఇప్పుడు రాజకీయ పార్టీలు ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక కీలకం కానుంది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం

## ఎన్నికల్లో 'ఓడిపోగానే ఈవీఎంలు, ఈసీపై నిందలు వేయడం కాంగ్రెస్ నైజం

హైదరాబాద్ తెలంగాణ వాణి)



దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడ ఓడిపోయిన తర్వాత.. ఆ ఓటమిని జీర్ణించుకోలేక ప్రతిసారీ ఈవీఎంలపై లేదంటే ఓటర్ల జాబితాల సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘంపై అసత్యాలు ప్రచారం చేయడం కాంగ్రెస్, 'ఇండియా' కూటమికి పరిపాటిగా మారిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియను, ఎన్నికల నిర్వహణ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుని ప్రశంసిస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం పచ్చి అబద్ధాలతో అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టను దిగజార్చే కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. గతంలో కేరళ రాష్ట్రంలో ఓటర్ల సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగడం వల్లే తాము విజయం సాధించామని స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలే బహిరంగంగా చెప్పుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేరళలో అనుకూలంగా ఉన్నప్పుడు స్వాగతించి, దేశవ్యాప్తంగా మాత్రం అదే ప్రక్రియపై తప్పుడు సంకేతాలు పంపడం కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు.

## పాడిపై వేటు తప్పదా!

పాడి చుట్టూ రాజకీయం

హైదరాబాద్ తెలంగాణ వాణి)

పాడి కౌశిక్‌రెడ్డిపై అసెంబ్లీ ద్వారానే అనర్హత వేటు వేయించే యోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని బీఆర్ ఎస్ నాయకులు బహిరంగ వ్యాఖ్యలే చేస్తున్నారు. ఇదే జరిగితే.. ఖైరతాబాద్‌తో పాటు హుజూరాబాద్ కు కూడా ఒకేసారి ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని అంచనా అంటున్నారు. అయితే.. దీనిని కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత చర్య అని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కాదు.. సభను అగౌరవపరిచిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మొత్తంగా ఇప్పుడు పాడి చుట్టూ రాజకీయం మరోసారి రాజుకుంది.

ఏడాది బడ్జెట్ సమావేశాల సమయంలో పాడి కౌశిక్ రెడ్డి సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీఆర్ ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్‌కు మద్దతుగా మారిన మాజీ మంత్రి



కడియం శ్రీహరి ప్రసంగిస్తున్న సమయంలో ఆయనను అడ్డుకోవడంతో పాటు.. "నువ్వు" అని ఏకవచనంతో సంబోధించారు. అంతేకాదు.. దుర్భాషలాడారన్నది కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణ. అంతేకాదు.. తనను కాల్చేస్తానని కౌశిక్ రెడ్డి బెదిరించినట్టు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కడియం ఆరోపిస్తున్నారు. దీంతో వ్యవహారం ముదిరిపోయి.. అసెంబ్లీ ఎథిక్స్ కమిటీకి ఈ విషయాన్ని రిఫర్ చేశారు. ప్రస్తుతం ఈ కమిటీ తీవ్రంగా శోధిస్తోంది. పాడిపై వచ్చిన

మిగతా 2లో..

## నోరు అదుపులో పెట్టుకోండి..

హైదరాబాద్ తెలంగాణ వాణి)



పార్టీలోని నాయకులు వర్గ విభేదాలు, వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి పార్టీ శ్రేయస్సు కోసం ఐక్యంగా పనిచేయాలని కాంగ్రెస్ మాజీ మంత్రి కొండా సురేఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వరంగల్ లో మీడియాతో మాట్లాడిన ఆమె.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, నాయకుల ందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కొంతమంది నాయకులు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే సహించేది లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోరు అదుపు లేకుండా, ఇష్టానుసారంగా మాట్లాడే నాయకులను మహిళా కార్యకర్తలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తామని హెచ్చరించారు. కొందరు డూప్లికేట్ నేతలు ఎక్కువ మాట్లాడుతున్నారని, నిఖార్సైన నేతలకు పదవులు రావడం లేదని వాపోయారు.

# తెలంగాణ సీజేకు ప్రమోషన్

సుప్రీం కోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో సోమవారం సమావేశమైన కొలీజియం మూడు రాష్ట్రాల హైకోర్టుల సీజేల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయించింది. వీరిలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఉన్నారు. "2026 సెప్టెంబర్ 28న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజియం, కింది హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని సిఫార్సు చేసింది. జస్టిస్ సునీతా అగర్వాల్, ప్రధాన న్యాయమూర్తి, గుజరాత్ హైకోర్టు (మూల హైకోర్టు: అలహాబాద్) జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, ప్రధాన న్యాయమూర్తి, దిల్లీ హైకోర్టు (మూల హైకోర్టు: అలహాబాద్) జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (మూల హైకోర్టు: ఝార్ఖండ్)" అని సుప్రీం కోర్టు ఓ ప్రకటనలో పేర్కొంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీఎస్ నరసింహ సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యులుగా ఉన్నారు. సుప్రీం కోర్టులో మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 38 కాగా, ప్రస్తుతం 34 మంది న్యాయమూర్తులు ఉన్నారు. ఈ సిఫార్సులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేసిన తర్వాత కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ వీరి నియామకాల ఉత్తర్వుల్ని జారీ చేస్తుంది.



అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, 2023 జూలై నుంచి గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2011 నవంబర్?లో అలహాబాద్ హైకోర్టుకు పదోన్నతి పొందారు. పదోన్నతి పొందితే సుప్రీం కోర్టు పదవీ విరమణ వయస్సు అయిన 65 సంవత్సరాలకు చేరుకోవడానికి ఆమెకు దాదాపు ఐదు సంవత్సరాల సమయం ఉంటుంది.

జస్టిస్ ఉపాధ్యాయ 2023 జూలై నుంచి బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. ఆ తర్వాత 2025 జనవరి నుంచి దిల్లీ హైకోర్టు సీజేగా కొనసాగుతున్నారు. ఆయన 1991లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, 2011 నవంబర్?లో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. పదోన్నతికి ముందు, ఆయన ఉత్తర ప్రదేశ్ ప్రధాన స్టాండింగ్ కౌన్సెల్‌గానూ పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఆపరేషన్ సింగ్, పట్నా, ఝార్ఖండ్ హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. జస్టిస్ సింగ్ దిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించారు. ఆయన 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, ఆ తర్వాత 2012లో ఝార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందే వరకు అక్కడే న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2022 డిసెంబర్ 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఆ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అనంతరం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొంది 2023 ఏప్రిల్ 17న ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2025 జూలైలో తెలంగాణ హైకోర్టు బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు సుప్రీంకోర్టుకు న్యాయమూర్తులుగా కొత్తగా ఐదుగురిని నియమించింది కొలీజియం. పంజాబ్ హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్‌నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జమ్మూకశ్మీర్-లద్దాఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వెంకిట సుబ్రమణి మోహన పేర్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవులకు పదొన్నతి కల్పించింది.

## 'సర్' వివాదం

# సీఈసీ రాజీనామాకు ఖర్గే డిమాండ్.. ప్రతిపక్షంపై నడ్డా ఫైర్

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, సర్, ఈసీ వ్యవహారంపై కాంగ్రెస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. మరోవైపు కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రతిపక్ష ఆరోపణలను ఖండిస్తూ, ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. 'సర్' వివాదం ఒక్క పార్టీకి సంబంధించిన అంశం కాదని, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన విషయమని ఖర్గే పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకుంటుందని చెప్పారు. సర్ అంశంపై చర్చించేందుకు మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇక జ్ఞానేశ్ కుమార్ బీజేపీ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నారని, ఆ పార్టీ కార్యకర్తగా మారారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



### జైరాం రమేశ్ విమర్శలు

సర్ ప్రక్రియలో పౌరసత్వానికి సంబంధించిన అంశాలను పరిశీలించే విధానం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తిరిగి బలోపేతం చేసే సుదీర్ఘ ప్రక్రియలో తొలి అడుగు సీఈసీ రాజీనామాతోనే ప్రారంభం కావాలని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుధాన్షు ధూలియా ఓ ఇంటర్వ్యూలో ఇచ్చిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఓటరు దేశ పౌరుడై ఉండాల్సిందేనని, అయితే పౌరసత్వాన్ని నిర్ణయించడం ఎన్నికల సంఘం బాధ్యత కాదని చెప్పినట్లు తెలిపారు. పౌరసత్వానికి సంబంధించి విస్తృతమైన షరతులు విధించడంపైనా ఆయన ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. భారత పౌరసత్వం 1955 పౌరసత్వ చట్టం పరిధిలోకి వస్తుందని, పార్లమెంట్ కాలానుగుణంగా చేసిన సవరణలకు అనుగుణంగా ఈ చట్టం అమలులో ఉంటుందని చెప్పారు.

### ఖర్గే వ్యాఖ్యలకు నడ్డా కౌంటర్

కాంగ్రెస్ విమర్శలకు కేంద్రమంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈసీపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. ఈసీ ఇప్పటికే తమ వివరణ ఇచ్చిందని, అయినప్పటికీ ప్రతిపక్ష నేతలు అదే ఆరోపణలను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తదితర ప్రతిపక్ష నేతలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల కంటే ఆరోపణలు, గందరగోళానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన, స్వతంత్ర సంస్థలపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష రాజకీయాల్లో ప్రధాన అంశంగా మారిందని ఆరోపించారు. రాహుల్ గాంధీని ఉద్దేశించి ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పినంత మాత్రాన అది నిజం కాదని తెలిపారు. ఈసీ ఇచ్చిన వివరణల తర్వాత కూడా ప్రతిపక్షాలు ఆరోపణలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు.

సర్, ఓటర్ల జాబితాకు సంబంధించిన కొన్ని నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు 10 నెలల వ్యవధిలో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు పలు కథనాలు వెలువడ్డాయి. ఫారం-6, ఓటర్ల పేర్ల తొలగింపు, ఎలక్టోరల్ రోల్ డేటాబేస్‌కు సంబంధించిన అంశాలపై ఈ అభ్యంతరాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం ఈ అభిప్రాయాలు నిర్ణయాత్మక దశకు ముందు జరిగే సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని తెలిపింది. తుది నిర్ణయాలు మాత్రం ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు పేర్కొంది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్? రాజీనామా చేయాలని కాంగ్రెస్?తో పాటు సీపీఐ, సీపీఐ(ఎం), టీఎంసీ, శివసేన(యూబీటీ) వంటి ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆయనపై అభిశంసనకు కూడా సిద్ధమయ్యాయి.

# 'హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను తరిమికొట్టాం

హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను అరేబియా సముద్రం వైపు తరిమికొట్టినట్లు ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ తెలిపారు. త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో శత్రుదేశాలు స్వేచ్ఛగా సంచరించకుండా తమ దళాలు అడ్డుకున్నాయని ప్రశంసించారు. యుద్ధం, చర్చల్లో ఏదొకటి తేల్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇరాన్ తేల్చిచెప్పింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ చేసిన ప్రతిపాదనలను ట్రంప్ తిరస్కరించిన వేళ ఇరాన్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. మరో దఫా దాడులకు సిద్ధమని ఇరు దేశాలు ప్రకటించడం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ క్రమంలోనే హెజ్‌బొల్లా మాజీ నాయకుడు హసన్ నస్రల్లా వర్ధంతి సందర్భంగా మొజ్తబా ఖమేనీ ఇరాన్ పౌరులను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశం పంపారు. హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను అరేబియా సముద్రం వైపు తరిమికొట్టినట్లు ఖమేనీ తెలిపారు. త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో తమ సైనికుల చేతిలో చావు దెబ్బ తిన్న శత్రువులు, అరేబియా సముద్రం దాటి ముందుకు రావడానికి సాహసించడం లేదన్నారు. ఇరాన్‌పై దాడులకు దిగిన ప్రతిసారి శత్రువులు భారీ నష్టాన్ని మూటగట్టుకున్నారని పేర్కొన్నారు. "ఇరాన్?లోని రెండు దక్షిణ సముద్రాలు శత్రు బలగాలు సంచరించే ప్రదేశాలుగా ఉండేవి. అయితే, హర్మూజ్ జలసంధిలో ధైర్యవంతులైన ఇరాన్? యోధుల నుంచి వారు పొందిన ఎదురుదెబ్బల కారణంగా అరేబియా సముద్రాన్ని దాటి ముందుకు రావడం లేదు. వారు ఈ వైపునకు వచ్చి, తమకు తామే హానిని తెచ్చుకున్నారు. త్వరలోనే అరేబియా సముద్రం కూడా వారి నుంచి విముక్తి పొందుతోంది. మనల్ని బలహీనపరచడానికి శత్రువులు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పుడు సమాజంలోని వివిధ వర్గాల మధ్య స్పష్టమైన విభేదాలు ఉన్నప్పటికీ, పవిత్రమైన హర్మూజ్ జలసంధి పరిరక్షణతో సహా తమ హక్కులను నిలబెట్టుకోవడంలో దృఢంగా నిలబడుతున్నారు." అటు హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు తాము చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించగా ఇరాన్ దీటుగా స్పందించింది. అమెరికా మళ్లీ దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ హెచ్చరించారు. అవసరమైతే అంతిమ యుద్ధానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. అదే సమయంలో శాంతి చర్చలకు సిద్ధమని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఏది కావాలో ట్రంప్ తేల్చుకోవాలని అన్నారు. శాంతి కోసమే తాము న్యూయార్క్ వెళ్లామని కాళ్లబేరానికి కాదని అరాగ్చీ వెల్లడించారు. జప్తు చేసిన తమ ఆస్తులు, నిధులను విడుదల చేస్తే హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని పునరుద్ఘాటించారు. అయితే, ఇరాన్ ప్రతిపాదనను తిరస్కరించడానికి కొన్ని కారణాలున్నాయని ఐరాసలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడి చేసి, అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని మండిపడ్డారు. అందుకే వారిపై తమకు నమ్మకం లేదని అన్నారు. ఇరాన్ అణు ముప్పు నుంచి ప్రపంచాన్ని రక్షించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలు తీసుకుంటున్నారని మైక్ వాల్జ్ వెల్లడించారు. ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అతి త్వరలోనే అమెరికా విజయం సాధిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మధ్యంతర ఎన్నికలకు ముందే ఇరాన్‌పై సైనిక దాడులు జరిగే అవకాశాన్ని కొట్టిపారేయలేమని చెప్పారు. యుద్ధాన్ని తాము గెలిచిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు భారీగా పడిపోతాయన్నారు. ఇరాన్ చేతికి అణ్వాయుధాలు చిక్కకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఆపరేషన్ ఎకనామిక్ ఔట్‌కాస్ట్‌పై మాట్లాడిన ట్రంప్, సైనిక, ఆర్థిక మార్గాల ద్వారా తాము విజయం సాధిస్తామన్నారు. మిలిటరీ పరంగా తాము ఇప్పటికే గెలిచామని, ఆర్థిక ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్నారు. వారి కరెన్సీకి విలువ లేకుండా పోయిందని ఇరాన్‌లో ద్రవ్యోల్బణం దాదాపు 300 నుంచి 318 శాతానికి చేరుకుందన్నారు. అమెరికా నేవీ దిగ్బంధనంతో పోర్టుల ద్వారా ఎగుమతులు నిలిచిపోవడంతో ఇరాన్ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. పొరుగు దేశాల నుంచి సరకులను ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా ఇరాన్- తుర్కియే సరిహద్దు వద్ద కొన్ని కిలోమీటర్ల మేర లారీలు బారులు తీరాయి. రవాణా ఆంక్షలు, తనిఖీల కారణంగా ట్రక్కులు కొన్నిసార్లు వారాలపాటు సరిహద్దులోనే నిలిచిపోవాల్సి వస్తోంది.



## నేపాల్‌లో జలవిలయం..



నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ముస్తాంగ్ జిల్లాలో ఒక భారీ పర్వత భాగం కొద్ది సెకన్ల వ్యవధిలోనే కుప్పకూలి నదిలో కలిసిపోయిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ భయానక దృశ్యాలు ఆ దేశంలో నెలకొన్న విపత్కర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ముస్తాంగ్ జిల్లాలోని లేటే సమీపంలో ఒక భారీ పర్వత భాగం కేవలం ఆరు సెకన్ల వ్యవధిలోనే కాళీ గండకి నదిలోకి జారిపడింది. చార్‌ధామ్ యాత్రికులు చిత్రీకరించిన ఈ వీడియోలో, కొండచరియలు వేగంగా కిందికి దూసుకురావడంతో స్థానికులు భయాందోళనలతో కేకలు వేయడం వినిపిస్తోంది. ఈ ఘటన కారణంగా నదీ ప్రవాహానికి తాత్కాలికంగా ఆటంకం ఏర్పడింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న మరో వీడియోలో, కొండచరియలు విరిగిపడటంతో చెట్లతో పాటు ఒక ఇల్లు కూడా లోయలోకి కొట్టుకుపోయింది. 'ఘర్ గయా సక్యో' (ఇల్లు పోయింది) అంటూ గ్రామస్థులు భయాందోళనలతో హాహాకారాలు చేయడం, ఒక మహిళ రోదిస్తున్న దృశ్యాలు చూసేవారిని కలచివేస్తున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలు, కొండచరియల విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది గల్లంతయ్యారు. ప్రతికూల వాతావరణం కారణంగా పలు జిల్లాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు, మనాంగ్ జిల్లాలోని హిమ్లుంగ్ హిమాల్ బేస్ క్యాంప్ వద్ద సంభవించిన హిమపాతంలో ఇద్దరు మరణించగా, మరో 10 మంది ఆచూకి లభ్యం కాలేదు. నెల రోజుల క్రితం సంభవించిన భోటేకోశీ వరదల విషాదం నుంచి కోలుకోకముందే నేపాల్‌ను మరో విపత్తు చుట్టుముట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

## భారత్‌తో మాది మంచి భాగస్వామ్యం



భారత్‌తో తమ సంబంధాలకు మరింత విస్తరించే అవకాశం ఉందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఇప్పటికే మంచి భాగస్వామ్యం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేకపోయామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, తాను కలిసి ఆ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా న్యూయార్క్‌లో ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో అల్బనీస్ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని అల్బనీస్ తెలిపారు. తాను, మోదీ ఇద్దరూ ప్రధానులుగా ఉన్న సమయంలో ఒకరి దేశాన్ని మరొకరు రెండుసార్లు సందర్శించారని గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు అవకాశం ఉందని చెప్పారు. భారత్‌లో విద్య, భాష, విశ్వవిద్యాలయాలు, క్రీడలు వంటి రంగాల్లో ఆస్ట్రేలియాతో ఇప్పటికే సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. రెండు దేశాలు కామన్వెల్త్‌లో భాగస్వాములు కావడం కూడా ప్రత్యేక అనుబంధానికి కారణమని చెప్పారు.

### మోదీ సభలపై అల్బనీస్ ప్రశంసలు

ఆస్ట్రేలియాలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జరిగిన భారీ బహిరంగ కార్యక్రమాలను కూడా అల్బనీస్ ప్రస్తావించారు. మోదీ పాల్గొన్న స్టేడియం కార్యక్రమాల్లో కనిపించిన ఉత్సాహం అసాధారణమని అన్నారు. మెల్‌బోర్న్‌లో జరిగిన కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాల్లో తనకు కూడా ప్రజలు మద్దతుగా నినాదాలు చేశారా అని అడిగినప్పుడు, మోదీ తనను ఉత్సాహపరచాలని అక్కడి ప్రజలను కోరడంతో వారు నినాదాలు చేశారని చెప్పారు. సుమారు 40 వేల మంది ఆస్ట్రేలియన్లు తన పేరును నినదించడం సాధారణ విషయం కాదని, మోదీతో తన స్నేహం కారణంగానే అది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇక ఆస్ట్రేలియా ప్రధాని డిసెంబర్?లో భారత్‌లో పర్యటించనున్నారు. జీ20 సదస్సుకు అమెరికా వెళ్లే క్రమంలో భారత్‌కు వస్తానని ఆయన తెలిపారు. అమెరికాలో డిసెంబర్ 14, 15 తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది. అంతకుముందు భారత్‌లో అల్బనీస్ పర్యటన కొనసాగనుంది. ఆ పర్యటనలో వ్యాపారం, సంస్కృతి, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 'జీ'దే నమస్తే పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ఇందులో ఆస్ట్రేలియా వ్యాపార సంస్థలు, ఇతర భాగస్వాములు పాల్గొననున్నారు.

### ముంబయిలో వ్యాపార సమావేశాలు

భారత్ పర్యటనలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆస్ట్రేలియా వ్యాపార ప్రతినిధులను ముంబయికి తీసుకొస్తానని అల్బనీస్ చెప్పారు. ఆస్ట్రేలియా బిజినెస్ కౌన్సిల్‌తో కలిసి వ్యాపార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలపై ఆ కార్యక్రమాల్లో చర్చించే అవకాశం ఉంది. భారత్- ఆస్ట్రేలియా ఆర్థిక సంబంధాల్లో ఇంకా చాలా చేయాల్సి ఉందని అల్బనీస్ చెప్పారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు మరింత పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అల్బనీస్ పర్యటనలో క్రీడలకు కూడా ప్రత్యేక స్థానం ఉండనుంది. ముంబయిలో వ్యాపార కార్యక్రమాలు ముగిసిన తర్వాత చెన్నైలో క్రికెట్ మ్యాచ్‌తో పర్యటన కొనసాగుతుందని ఆయన చెప్పారు. విక్టోరియా, వెస్టన్ ఆస్ట్రేలియా జట్ల మధ్య ఆ మ్యాచ్ జరగనుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య క్రికెట్‌కు ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వ్యాపారం, సంస్కృతి, క్రీడలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే భారత్- ఆస్ట్రేలియా సంబంధాలు కేవలం వ్యాపారం, క్రీడలకే పరిమితం కావడం లేదు. రక్షణ, భద్రత, కీలక ఖనిజాలు, కొత్త సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, విద్య వంటి రంగాల్లోనూ ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. క్వాడ్‌లో భారత్, ఆస్ట్రేలియాతో పాటు అమెరికా, జపాన్ కూడా భాగస్వాములుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అల్బనీస్ డిసెంబరు పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## భాషా నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎంఈఓ ప్రభాకర్



**ధర్మారం, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి)**

విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల పెంపునకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ సూచించారు. మంగళవారం ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్‌లో ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగు భాషపై పట్టు సాధించేలా విద్యార్థులకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పటిష్టం చేయాలని సూచించారు. బోధనలో వినూత్న పద్ధతులు, బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించాలని తెలిపారు. సమావేశంలో పీఆర్ఎస్-2024 సామర్థ్యాల విశ్లేషణ, ఎఫ్ఏ పరీక్షల సమీక్ష, ఎస్ఏ-1 ప్రశ్నపత్రం నమూనా, అభ్యసన లోపాల నివారణ వ్యూహాలపై చర్చించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు షీల, ఆర్‌పీలు జ్యోతి, మహేశ్వర్, శర్మ, సీఆర్‌పీ కవితతో పాటు నాలుగు మండలాలకు చెందిన తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగడి పండ్లు ఆరోగ్యానికి శ్రేయస్కరమేనా?

- పండ్ల నాణ్యతపై కొనుగోలుదారుల సందేహాలు.
- అధికారుల తనిఖీలు చేయాలని డిమాండ్



**ధర్మారం, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**

ధర్మారం మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపు సంతకు చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి కూరగాయలు, వస్త్రాలు, పండ్ల వ్యాపారులు ఇక్కడికి వస్తుంటారు. సంతలో తక్కువ ధరలకు లభించే వివిధ రకాల పండ్లను ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. అయితే కొన్ని పండ్లపై చిన్న రంధ్రాలు, మరకలు కనిపిస్తుండటంతో వాటి నాణ్యతపై కొనుగోలుదారుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పండ్లు త్వరగా పండేందుకు వ్యాపారులు ఏమైనా రసాయనాలు వినియోగిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పండ్ల నాణ్యత, నిల్వ విధానం, రసాయనాల వినియోగంపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, ప్రజల ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

- క్షమాపణ చెప్పాలని డిమాండ్..
- దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

హిందూ దేవుళ్లను అవమానించేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారంటూ నిరసిస్తూ తిమ్మాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నుస్తులాపూర్‌లో రాజీవ్ రహదారిపై నిరసన చేపట్టారు. మండల బీజేపీ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ సీఎం వ్యాఖ్యలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఈసీ సభ్యుడు మావురపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎల్కపెల్లి స్వామి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

**డిండి ఎస్ఐ బాలకృష్ణ, ఎంపీడీవో వేదన చేతుల మీదుగా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**



**గుండ్లపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

అక్టోబర్ 7న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని దేవరకొండ డివిజన్ ఫోరం అధ్యక్షుడు ముడి లింగమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం డిండి ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ, ఎంపీడీవో వేదన చేతుల మీదుగా మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల న్యాయపరమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లేష్, గుమ్మకొండ సుధాకర్, చెన్నయ్య, ముడి శ్రీను, జహంగీర్, జుట్టు సతీష్‌తో పాటు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులపేటలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**కేసీఆర్ హయాంలోనే సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే సంజయ్**



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**

మండలంలోని నాగులపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల తరగతి గదులు, వైకుంఠ రథాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ప్రారంభించారు. గ్రామపంచాయతీ నిధులతో రూ.3 లక్షలతో నిర్మించిన పాఠశాల గదులను, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ కేతిరెడ్డి గంగాజల కుటుంబం ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణరెడ్డి జ్ఞాపకార్థం అందించిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్ వంటి పలు సంక్షేమ పథకాలు అమలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు, గర్భిణీలు, బాలింతలకు గతంలో అందిన పథకాల్లో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ఎంపీ అరవింద్ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి గంగాజల భాస్కర్, చీటీ వెంకట్రావు, పాక్స్ చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, సింగిరెడ్డి నారాయణ, కార్యదర్శి సాయినాథ్, ఉపసర్పంచ్ మహేష్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## మధ్యవర్తిత్వంతో వివాదాలకు సత్వర పరిష్కారం

**డీఎల్ఎస్ఏ కార్యదర్శి యశ్వంత్ సింగ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**

వివాదాలను సుదీర్ఘ న్యాయ ప్రక్రియకు వెళ్లకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం సమర్థవంతమైన మార్గమని డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ తెలిపారు. జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో పానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో "దేశానికి మధ్యవర్తిత్వం 3.0" కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సంబంధాల పరిరక్షణకు అవకాశం ఉంటుందన్నారు. కుటుంబ, ఆస్తి, వాణిజ్య తదితర వివాదాల్లో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి పొన్నం సమీక్ష

**30న కరీంనగర్ నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభం**



**కరీంనగర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సీఎం ఎ. రేవంత్‌రెడ్డి ఈ నెల 30న కరీంనగర్‌లో పర్యటించనున్న నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమైన మంత్రి.. భద్రత, ట్రాఫిక్, పార్కింగ్, పరిశుభ్రత తదితర ఏర్పాట్లపై సూచనలు చేశారు. సీఎం పర్యటనలో భాగంగా నూతన సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, అనంతరం కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక పూజల అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రాను సీటులో ఆసీనులను చేసి, అధికారులతో జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,



ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతులు, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్లంపల్లి, లోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్ మానేరు, గౌరవెల్లి తదితర సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గౌరవెల్లి భూసేకరణకు రూ.250 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. మానేరు రివర్‌ఫ్రంట్, రింగ్‌రోడ్డు, డంపింగ్ యార్డు తదితర నగర అభివృద్ధి అంశాలపై కూడా సీఎం దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. కరీంనగర్ పర్యటన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాకు వెళ్లనున్నట్లు చెప్పారు. సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## హృదయ ఆరోగ్యంపై అవగాహన.. ఉచిత వైద్య శిబిరం



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి విద్యాసంస్థల్లో మంగళవారం హృదయ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో సన్‌రైజ్ హాస్పిటల్ సహకారంతో కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు ఫ్లాష్‌మాబ్, స్కిట్‌ల ద్వారా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ కొండపాక కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సమతుల్య ఆహారం, వ్యాయామం, తగినంత నిద్ర, ఒత్తిడి నియంత్రణతో పాటు రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 300 మందికి బీపీ, రక్తంలో చక్కెర, ఈసీజీ పరీక్షలు చేశారు. ఈసీజీలో లోపాలు గుర్తించిన వారికి సన్‌రైజ్ హాస్పిటల్‌లో ఉచితంగా 2డీ ఎకో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ కిరణ్‌కుమార్‌ను మెమెంటో, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వినోద్, సిహెచ్. ప్రకాష్ రెడ్డి, డాక్టర్ దివ్య ప్రియాంక, డాక్టర్ మహేష్ కుమార్ రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, కోఆర్డినేటర్ ఎలిగేటి శ్రవణ్ కుమార్, విభాగాధిపతి ఎం. సాయి చరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్. సాయినాథ్, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రులు నమోదు చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**వరంగల్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి)**

: వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు, అర్హతలు, దరఖాస్తు విధానంపై అవగాహన కలిగి అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అవసరమైన ధ్రువపత్రాలను గెజిటెడ్ లేదా డిజిగ్నేటెడ్ అధికారి ద్వారా ధ్రువీకరించి సమర్పించాలని సూచించారు. 2023 నవంబర్ 1 నాటికి పట్టభద్రులై, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో నివాసం ఉంటున్న అర్హులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. గత జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన ప్రస్తుత జాబితాలో నమోదు పూర్తయినట్లు కాదని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్స్ సిబ్బంది నవీన్, బీజేపీ ప్రతినిధి బి. రవి నాయక్, కాంగ్రెస్ ప్రతినిధి లక్ష్మణ్ అగర్వాల్, బీఆర్ఎస్ ప్రతినిధి అన్వర్, ఎస్. ఆనుదీప్, సీపీఐ(ఎంఎల్) ప్రతినిధి బాబూరావు, బీఎస్పీ ప్రతినిధి టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎస్ఐగా హరి శేఖర్ బాధ్యతల స్వీకరణ

**మహిళలు, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం..**

**డ్రగ్స్‌పై ఉక్కుపాదం**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**



రామగుండం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా సబ్‌ఇన్‌స్పెక్టర్ జి. హరి శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని, వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**రాజాపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేఖరి):**

హిందూ దేవుళ్లు, హిందువులను అవమానించేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ రాజాపేట మండల బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిరసన చేపట్టారు. మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.

## పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**



**మెదక్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

మెదక్‌లోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్‌లో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయంగా ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇళ్ల మంజూరు కోసం ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వంపై మోపడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు సంసిద్ధం

**జిల్లాలో 518 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..**

**కలెక్టర్ ప్రతిమాసింగ్**



**మెదక్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 518 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 మద్దతు ధరగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గుర్తించిన ఏడు సన్న రకాల ధాన్యానికి రూ.500 బోనస్ అందించనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని, వాహనాల మళ్లింపును అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, సహకార శాఖ అధికారి పద్మ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, రవాణా శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను కొనసాగించాలి

**దసరా తర్వాత మలి విడత ఉద్యమం: మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి**




**రామాయంపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కొనసాగించడం లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం రామాయంపేటలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్‌ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయానికి అవసరమైన సిబ్బందిని నియమించి పరిపాలనా సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే దసరా తర్వాత మలి విడత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, నాయకులు సుప్రభాతరావు, ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్, అస్నుద్దీన్, దోమకొండ శ్రీను, గణపురం కృష్ణగౌడ్, రొయ్యల నవీన్, మధ్యల రమేష్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో గణేష్ పండల్ వద్ద ఘర్షణ.. ఐదుగురి అరెస్ట్

**సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఆహ్వానంపై వివాదం.. బీర్ బాటిళ్లతో దాడి**




**కీసర, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
గణేష్ పండల్ వద్ద జరిగిన ఘర్షణ, దాడి ఘటనకు సంబంధించి ఐదుగురు నిందితులను కీసర పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. చిర్యాల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద జయ మాతా యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమానికి యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఆహ్వానించే విషయంలో ఫిర్యాదుదారుడికి, అమీర్‌పేట ప్రసాద్ అలియాస్ చిచ్చు (ఏ1)కు వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ నెల 27న తెల్లవారుజామున పండల్ వద్దకు వచ్చిన అమీర్‌పేట ప్రసాద్, రవణకొల తరుణ్ గౌడ్ (ఏ2), కస్తూరి సత్య సాయి చంద్ర (ఏ3), యాకరి మురళీకృష్ణ అలియాస్ నాను (ఏ4), శాకమూర హరీష్ (ఏ5)లు ఘర్షణకు దిగి బీర్ బాటిళ్లు, ఇతర వస్తువులతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో శివలింగాల మణీష్ గౌడ్, గుండ్లపల్లి శ్రీశాంత్ గౌడ్, శివలింగాల కార్తికేయ, కొల్లా నవీన్ కుమార్ యాదవ్, పూస భాను ప్రకాష్ గాయపడగా.. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం కీసర ఎక్స్‌రోడ్స్ వద్ద ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. పండుగలు, ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి హెచ్చరించారు. మల్కాజ్‌గిరి డీసీపీ ఆదేశాల మేరకు కీసర ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేశ్, ఎస్ఐ బి. నాగరాజు బృందం కేసును దర్యాప్తు చేసింది.

# కార్మికులకు గుండె ఆరోగ్యంపై అవగాహన



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిహెచ్‌పీలో జరిగిన కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మధు కుమార్ పాల్గొని గుండెపోటు లక్షణాలు, ప్రమాద కారకాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ధూమపానం, మద్యపానం, అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్, అధిక బరువు, వ్యాయామం లేకపోవడం, మానసిక ఒత్తిడి గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్య పరీక్షలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌పి మేనేజర్, కార్మికులు, యూనియన్ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదుపై బీఆర్‌ఎస్ అవగాహన



**నాగారం, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాగారం డివిజన్‌లో ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. మాజీ కౌన్సిలర్ ఎలిజాల నాగేశ్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రులకు ఓటు నమోదు విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో బందెల పరమేశ్, చెరుకు ప్రశాంత్ గౌడ్, చీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎజెండా చర్చ లేకుండానే ముగిసిన కౌన్సిల్ సమావేశం

- **కమిషనర్ బదిలీకి చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ల డిమాండ్**
- **సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు**




**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీలో మరోసారి రాజకీయ వివాదం చోటుచేసుకుంది. మున్సిపల్ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పాలనాపరమైన అంశాలపై నిర్ణయాలు తీసుకునేందుకు మంగళవారం చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఎజెండా అంశాలపై చర్చ లేకుండానే ముగిసింది. సమావేశం ప్రారంభానికి ముందే ఎజెండా అంశాలు తమకు అందలేదని చైర్‌పర్సన్ ఆరోపించగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడా సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశం అనంతరం చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్--సీపీఐ కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. మున్సిపాలిటీలో చేపడుతున్న పనులు, పాలనాపరమైన వ్యవహారాలకు సంబంధించిన విషయాలను చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లకు ముందుగా తెలియజేయడం లేదని ఆరోపించారు. ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి అధికారికంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. మున్సిపల్ కమిషనర్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అవరోధంగా మారుతున్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. కమిషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడా కౌన్సిల్ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారం, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం కమిషనర్ బదిలీ చేయాలని కోరుతూ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్,సీపీఐ కౌన్సిలర్లు తీర్మానం చేసి సమావేశం నుంచి బయటకు వెళ్లారు. మరోవైపు సమావేశ ఎజెండా అంశాలను ముందస్తుగా తమకు తెలియజేయలేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు. ఎజెండా వివరాలు కౌన్సిలర్లకు అందుబాటులో లేకుండా సమావేశం నిర్వహించడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. అయితే ఈ ఆరోపణలను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఖండించారు. కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ఎజెండా అంశాలను సమావేశానికి 10 రోజుల ముందుగానే చైర్‌పర్సన్‌కు పంపించినట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని వివిధ విభాగాల నుంచి ప్రతిపాదిత ఎజెండా అంశాలను సేకరించి అందజేశామని వివరించారు. అనంతరం చైర్‌పర్సన్ నుంచి ఎలాంటి సమాచారం లేదా అభ్యంతరం తనకు రాలేదన్నారు. ఎజెండా అంశాలు తనకు అందలేదని చైర్‌పర్సన్ పేర్కొనడం వాస్తవం కాదని తెలిపారు. తనపై కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. గతంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో కౌన్సిల్ సమావేశం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైర్‌పర్సన్ భర్త మున్సిపల్ ఉద్యోగులు, తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని కమిషనర్ ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కొందరు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పాలన, ఎజెండా అంశాలు, కమిషనర్ వ్యవహారశైలిపై ప్రజాప్రతినిధుల మధ్య నెలకొన్న విభేదాలతో సమావేశం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే ముగిసింది. దీంతో క్యాతనపల్లి మున్సిపాలిటీలో మరోసారి రాజకీయ, పాలనా వివాదం చర్చనీయాంశంగా మారింది.

# అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ కొరడా...

- **షెడ్లు, అదనపు అంతస్తులు కూల్చివేత**
- **సీజ్ చేసినా నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణాలు...**
- **ఘట్కేసర్ పరిధిలో అధికారుల చర్యలు**
- **అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**ఘట్కేసర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ వాణి)**
అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్లు, మంజూరైన అనుమతులకు మించి చేపట్టిన అదనపు అంతస్తుల నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీధర్, టీపీబీవో సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కూల్చివేతలు నిర్వహించారు. ఘట్కేసర్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డును, అలాగే యమనంపేట గ్రామంలో అనుమతికి మించి నిర్మించిన అదనపు అంతస్తులను అధికారులు గుర్తించారు. వీటిని గతంలో సీజ్ చేసినప్పటికీ, సీజ్‌ను తొలగించి తిరిగి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలను







కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు నిర్మాణ ప్రాంతాలను పరిశీలించి, అనుమతులు మరియు మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే వాటిపై చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు పోచారం ఐటీ కారిడార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు చర్యలు చేపట్టారు.

**అనుమతులు తప్పనిసరి: ఏసీపీ శ్రీధర్**
నిర్మాణదారులు భవన నిర్మాణానికి ముందు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఏసీపీ శ్రీధర్ సూచించారు. మంజూరైన అనుమతులు, నిర్మాణ నిబంధనలకు అనుగుణంగానే పనులు చేపట్టాలని తెలిపారు. సీజ్ చేసిన నిర్మాణాలకు సంబంధించిన సీల్‌ను తొలగించి తిరిగి పనులు చేపట్టడం లేదా అనుమతులకు మించి అదనపు నిర్మాణాలు చేపట్టడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మాణదారులను హెచ్చరించారు.

# రోగులతో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలి

**బస్తీ దవాఖాన, టీ-హబ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో**

**నిజామాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బస్తీ దవాఖానలకు వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజశ్రీ సూచించారు. మంగళవారం మిర్చి కాంపౌండ్‌లోని బస్తీ దవాఖాన, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలోని పాలియేటివ్ కేర్, తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో మందుల నిల్వ, పంపిణీ, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఫాలోఅప్, హాజరు, రిఫరల్ రికార్డులను పరిశీలించారు. జీవనశైలి వ్యాధుల పరీక్షలు వందశాతం పూర్తి చేసి, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పాలియేటివ్ కేర్‌లో నొప్పి నివారణ మందులు, నర్సింగ్ సేవలు అందుబాటులో ఉండాలని



సూచించారు. టీ-హబ్‌లో నమూనాల సేకరణ పెంచి, పరీక్షా నివేదికలను సకాలంలో అందించాలని తెలిపారు. తనిఖీలో బస్తీ దవాఖాన సిబ్బందితో పాటు డాక్టర్ చైతన్య, టీ-హబ్ వైద్యురాలు డాక్టర్ దివ్య తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుల రక్షణ, సైబర్ భద్రతపై అవగాహన

**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేఖరి)**
: వృద్ధుల వారోత్సవాల సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని రిటైర్డ్ పెన్షనర్స్ భవన్‌లో సైబర్ భద్రత, ఆర్థిక అక్షరాస్యత, వృద్ధులపై వేధింపుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు ఆన్‌లైన్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించరాదని, అనుమానాస్పద లింకులు, గుర్తుతెలియని కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. వృద్ధులపై శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులను నివారించేందుకు ప్రభుత్వ శాఖలు, పోలీసులు, న్యాయ సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ



సేవాధికార సంస్థ కార్యదర్శి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సైబర్ వింగ్ ఎస్ఐ శ్రావణి, రిటైర్డ్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే పోతారెడ్డి, ఆర్థిక కార్యదర్శి లోలం గంగన్న, యూనిట్ అధ్యక్షులు కే రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ చట్టం అమలుపై కమిషనర్‌తో భేటీ

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆర్టీఐ చట్టం సమర్థవంతమైన అమలు, ప్రజలకు నిర్ణీత గడువులో సమాచారం అందించే అంశాలపై ఆర్టీఐ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నైకోటి గోపాల్, ఆర్టీఐ కమిషనర్ పి. శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం, ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. ఆర్టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సొసైటీ తరఫున నిరంతరం కృషి చేస్తామని గోపాల్ తెలిపారు.

# కలెక్టరేట్ రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటు



**మంచిర్యాల, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ రోడ్డులో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా సమీకృత కార్యాలయ కమాన్ వద్ద మూడు, హైవే కమాన్ వద్ద రెండు కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి హబీబ్ హుస్సేన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పోలీసు అధికారుల సూచనల మేరకు ప్రజల భద్రత, రహదారి పర్యవేక్షణకు ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు శ్రీహరి తెలిపారు. ప్రమాదాలు, ఇతర ఘటనల సమయంలో సీసీ కెమెరాల ద్వారా సమాచారం సులభంగా గుర్తించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం 27 ప్యాకేజీ భూసేకరణ వేగవంతం చేయాలి

**పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేఖరి):**
కాళేశ్వరం 27వ ప్యాకేజీకి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి కాలువ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం నర్సాపూర్ (జి) సమీపంలో నిర్మాణంలో ఉన్న కాలువ పనులను ఆయన పరిశీలించారు. కాలువ పనుల పురోగతి, ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటితో ప్రయోజనం పొందే మండలాలు, భూసేకరణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణను త్వరగా పూర్తి చేసి, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ అనిల్, ఏడి ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ గంగాధర్, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు

# వైటీసీ పోటీల విజేతలకు కలెక్టర్ అభినందన



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేఖరి):**
హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి యువ టూరిజం క్లబ్ (వైటీసీ) పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నిర్మల్ జిల్లా విద్యార్థులను కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం కలెక్టరేట్‌లో అభినందించారు. ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల, నిర్మల్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థినులు నృత్య పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించగా, ఖానాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థినులు ప్రోత్సాహక బహుమతి పొందారు. విద్యార్థులు, శిక్షకులను కలెక్టర్ శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, డిఐఈఓ పరశురామ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపివో శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బదిరులకు అండగా ఉంటా

### అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలోని బదిరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బదిరుల్లో అపారమైన మేధాశక్తి, ప్రతిభ ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడుతూ పోటీ ప్రపంచంలో ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమన్నారు. వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో డీఆర్ఎం పర్యటన



**నిజామాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిజామాబాద్ రైల్వే స్టేషన్, రైల్వే కాలనీల్లో తాగునీటి నాణ్యతపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. డీఆర్ఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం స్టేషన్‌ను పరిశీలించారు. ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 28 వరకు సేకరించిన 531 నీటి నమూనాలన్నీ వినియోగానికి అనుకూలంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో 134 నమూనాలకు బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహించగా, ఏ ఒక్క నమూనాలోనూ ఈ--కోలి ఆనవాళ్లు గుర్తించలేదన్నారు. నీటి వనరులు, రిజర్వాయర్లు, క్లోరినేషన్, పంపిణీ వ్యవస్థలను ఇంజినీరింగ్, వైద్య విభాగాల అధికారులు పరిశీలించారు. రైల్వే స్టేషన్లు, కాలనీల్లో ప్రయాణికులు, నివాసితులకు సురక్షితమైన తాగునీరు అందేలా నిరంతరం పరీక్షలు, పర్యవేక్షణ కొనసాగించాలని డీఆర్ఎం అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి



**నిజామాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మహిళలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. మంగళవారం నగరంలోని ుహిళా పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. మహిళలు, బాలికల ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని, హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కమిషనర్ సూచించారు. సిపి వెంట నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీలత , మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు ఎమ్. డి రహమతుల్లా , పి. రాజేశ్వర్ , పి. జాన్సన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో బీజేపీ నాయకుల ఆందోళన



**గుమ్మడిదల, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గుమ్మడిదల మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూరు రాజశేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి రాజేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోణం విఠల్‌తో పాటు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుంకరి కేశయ్య దశదిన కర్మకు దైద రవీందర్

**నకిరేకల్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
నకిరేకల్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన సుంకరి కేశయ్య దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరయ్యారు. కేశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సంతాప సభలో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రంగారెడ్డి, బోల్ల వెంకట్‌రెడ్డి, సోమయ్య, చౌడయ్య, వెంకన్న, డైరెక్టర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కుల కోసం నిరసనలు

**అక్టోబర్ 2న 'డిమాండ్ల దినోత్సవం' విజయవంతం చేయాలి**

**వనపర్తి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే--ఐజేయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు తెలిపారు. మంగళవారం వనపర్తి కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు చేపట్టి, అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం, నూతన మీడియా కమిషన్, కొత్త వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్‌కార్డులు, నగదు రహిత వైద్యసేవలు కల్పించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి బి. రాజుతో కలిసి మాధవరావు



పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి రాజు, ఉపాధ్యక్షుడు కమల్ రెహమాన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, యూనియన్ సభ్యులు ముంత రవి, జియా,ముక్తార్, పి ఆర్ టి వి చంద్రమౌళి, నరేష్, నజీర్, చాంద్ పాషా,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా సృజనాత్మక పోటీలు



**నర్సంపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రాయింగ్, ప్రసంగ పోటీలు నిర్వహించారు. బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా సేవా సంకల్ప్ అభియాన్ కన్వీనర్ డా. గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'నేటి భారతం' అంశంపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు రాణా ప్రతాప్‌రెడ్డి బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పాశికంటి రమేష్, కట్ల రామచంద్రారెడ్డి, జుర్రు రాజు, జూలూరు మనీష్‌గౌడ్, వల్లే పర్వతాలు, కొంకిసా విగ్నేష్‌గౌడ్, విజయ్‌సింగ్, నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్రచారి, చేను నరేష్, అజీమ్ పాషా, రాజు, కొండ్రా తరుణ్‌సాయి, సంగెపు తేజ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సేవా ప్రస్థానం స్ఫూర్తిదాయకం



**చౌటుప్పల్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
: సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు శివారులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకని మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదానం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవా ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కైరంకొండ అశోక్, కడారి కల్పన, ఐలయ్య యాదవ్, చీకురి సాయిరాం, నాతి సురేష్, బాతరాజు సత్యం, యాస అశోక్‌రెడ్డి, దిండు భాస్కర్, బోయ సదానందం, సప్పిడి లింగారెడ్డి, గుండెపురం ప్రతిభ నరేష్, తెలుకుంట్ల శ్రీధర్, రేఖ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

### ఐజేయూ పిలుపుతో దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం'

**భూపాలపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐజేయూ పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు నిరసన చేపట్టి, అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, స్టేట్ హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్ వెల్లడించారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, చట్టపరమైన, సామాజిక సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా నిరసనలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు.

జర్నలిస్టుల కోసం నూతన మీడియా కమిషన్, ప్రత్యేక భద్రతా చట్టం, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, వేతనాలు, సేవా హక్కులకు సంబంధించిన రక్షణలు పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్ కార్డులు, నగదు రహిత వైద్యసేవలు కల్పించాలని కోరారు.

అక్టోబర్ 2న భూపాలపల్లిలో జరిగే కార్యక్రమానికి అన్ని మండలాల జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పాత్రికేయ సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని క్యాతం సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు.



## రోబోటిక్స్‌పై అవగాహన కార్యక్రమం

**వనపర్తి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ ఆకాంక్ష రోబోటిక్స్ ప్రాధాన్యత, నిర్మాణం, ప్రోగ్రామింగ్, సెన్సర్లు, ఆటోమేషన్, భవిష్యత్ అవకాశాలను వివరించారు. విద్యార్థులు రోబోటిక్స్‌తో పాటు కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్, దామోదర్‌రెడ్డి, విష్ణుమూర్తి, యువరూప లక్ష్మి, రాహుల్, సరస్వతి, యాదగిరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రేడర్స్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాశెట్టి శ్రీనివాసులు



**వనపర్తి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: బీజేపీ తెలంగాణ ట్రేడర్స్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వనపర్తికి చెందిన బాశెట్టి శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ వూప్పల శారద నుంచి నియామక పత్రాన్ని అందు కున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మ కంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, డాక్టర్ వూప్పల శారదకు కృతజ్ఞతలు తెలిపారు. వర్తకులు, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయనకు అధికార ప్రతినిధి నక్క మహేష్, పట్టణ అధ్యక్షుడు బత్తిని మధుసూదన్, కొండోజు గోపీనాథ్, మైనార్టీ సెల్ కన్వీనర్ ఖలీల్ శుభాకాంక్షలు తెలిపారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానం



**వనపర్తి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వడ్డేవాట గ్రామంలో అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ, సామూహిక భవనం, ఆలయ ప్రారంభోత్సవానికి బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేందర్ నాయుడుకు గ్రామ పెద్దలు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వాల్మీకి బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వాల్మీకులు ఐక్యంగా కార్యక్రమంలో పాల్గొనాలని మహేందర్ నాయుడు పిలుపునిచ్చారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేవాట వాల్మీకి గ్రామ పెద్దలు, యువ నాయకులు, వడ్డేవాట గ్రామ అధ్యక్షులు శ్రీనివాసు నాయుడు, బలరాం నాయుడు, తిరుపతయ్య నాయుడు, భాస్కర్ నాయుడు, బాలరాజు నాయుడు, రవీందర్ నాయుడు, లక్ష్మీనారాయణ నాయుడు, బాలవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పులలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**తరిగొప్పుల, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
తరిగొప్పుల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ డైరెక్టర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తరిగొప్పుల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేఖరి)**
ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఓపీ, ఐపీ, ప్రసూతి, రక్త పరీక్షలు, మందుల విభాగాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరై రోగులకు సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రోగులతో మర్యాదగా వ్యవహరించి, అవసరమైన పరీక్షలు, మందులు అందించాలని ఆదేశించారు. వైద్య సేవలు, నిర్వహణ, పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భేటీ



**నిర్మల్--కుబీర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కుబీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాజీ ఎమ్మెల్యే జి. విఠ్ఠల్‌రెడ్డిని మంగళవారం కలిశారు. ఇళ్లు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే విఠ్ఠల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇంకా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన విఠ్ఠల్‌రెడ్డి ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి అర్హులకు ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు,లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్త గౌడ్,వార్డు సభ్యుడు కామాజీ, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా స్వచ్ఛతా హీ సేవ



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేఖరి):**
పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే సందేశంతో నిర్మల్ పట్టణంలో మంగళవారం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు జరుగుతున్న మాసోత్సవాల్లో భాగంగా బ్యాంకు ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది ధర్మసాగర్ పరిసరాలు, బస్‌స్టాండ్ ఆవరణలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అధికారులు, సిబ్బంది స్వయంగా చెత్తను తొలగించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎల్డీఎం రామ్ గోపాల్, టీజీబీ రీజినల్ మేనేజర్ నవీన్ తో పాటు పలువురు బ్యాంకింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది స్వయంగా పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు



**వనపర్తి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డబుల్ బెడ్‌రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మొదటి బ్లాక్‌లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. అలాగే 4 నుంచి 6, 11 నుంచి 13వ బ్లాక్‌ల మధ్య సీసీ రోడ్ల పనులు చేపట్టారు.

కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కొండోజు రాఘవచారి, ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్, గౌరవ అధ్యక్షుడు డప్పు స్వామి, నరేష్, రంగస్వామి, మన్యం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి కాలనీ వాసుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## చౌటుప్పల్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం




**చౌటుప్పల్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం సంఘ చైర్మన్ ఈడ్దల మస్తాన్ బాబు యాదవ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. కార్యదర్శి రమేష్ ఆదాయ, వ్యయ వివరాలను చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువులను యాప్‌ల ద్వారా కాకుండా నేరుగా విక్రయించాలని, యూరియా రవాణా పన్నును కేంద్ర ప్రభుత్వమే భరించాలని తీర్మానించారు. పిలాయిపల్లి కాలువ ద్వారా గ్రామాల చెరువులను సాగునీటితో నింపాలని, ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే శుభ్రపరచాలని తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శివారెడ్డి, డైరెక్టర్లు బొబ్బిల్ల రాజేందర్, నల్ల నరేందర్‌రెడ్డి, జక్కిడి వెంకట్‌రెడ్డి, రావుల స్వామి, ఎర్ర పెంటయ్య, పొనుగోతు లచ్చిరాం, మల్కాపురం సుగుణమ్మ, మేకల దేవేందర్‌రెడ్డి, బత్తుల శ్రీవారి, కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేష్, అంజయ్యగౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు చిమ్ముల వెంకట్‌రెడ్డి, ఢిల్లీ చంద్రకళ, కరంటోతు శంకర్‌నాయక్, అందోల్ మైసమ్మ చైర్మన్ అశ్విన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు కనకం నాగయ్య మృతి

**శంకరపట్నం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కనకం నాగయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నాగయ్య, టీఆర్ఎస్ ప్రారంభ దశ నుంచే పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. 2011లో శంకరపట్నంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకు ఆయనపై పోలీసు కేసు నమోదైంది. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సయోధ్యకు ప్రాధాన్యం ఇచ్చేవారని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. ఆయనకు భార్య శారద, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**

జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమీక్షలో సర్వే పురోగతిని పరిశీలించారు. ప్రతి రైతు సాగు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తికాకపోవడంతో సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులు బోనస్ కోల్పోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఏఈఓలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రక్తంతో సీఎంకు లేఖ



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అందాల్సిన సబ్సిడీ రుణాలు, అభివృద్ధి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్ తన రక్తంతో సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు నిలిచిపోవడంతో దళిత యువత, పేదలు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేసి నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితులను ఐక్యం చేసి ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు ఎడ్ల సురేష్, మెంగని రాజయ్య, గాలి సురేష్, కంపల్లి సుమన్, కుడిది నాగేందర్, సునీల్, నవీన్, పవన్ కళ్యాణ్, బండిపల్లి సంజీవ్, సతీష్, రాజు, శేషిధర్, సాయిరాం, భానుచందర్, సంగం వేణు, పెదపల్లి సాయి పాల్గొన్నారు.

## కళాకారుల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం.



**పెద్దపల్లి : సెప్టెంబర్, 29(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**

అంతర్గాం మండల కళాకారుల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గంగాధరి శ్రీనివాస్ గౌడ్ ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి--సుధాకర్ దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌కు కళాకారుల సంక్షేమం, సాంస్కృతిక కళల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో రామాయణం వంటి సంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడంలో కళాకారుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలవేణి అనసూర్య, వార్డు సభ్యులు, రామాయణం కళాకారుల బృందం సభ్యులు కానుగంటి తిరుపతి, ఐలవేణి సంతోష్, బరిగేలా సతీష్, సామల కుమార్, కట్కూరి లక్ష్మణ్, గుడికందుల గురువయ్య, శ్రీరాముల సత్తయ్య, ఆకుల విజయ తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి బాపు మల్‌శెట్టి సన్మానం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నారాయణఖేడ్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని టీఆర్ఎస్ పార్టీ నారాయణఖేడ్ ఇన్‌చార్జి బాపు మల్‌శెట్టి మంగళవారం తన స్వగృహంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మునిగాల మానిక్ ప్రభు, డివిజన్ అధ్యక్షుడు పుట్టి సంజీవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. ఖైసర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిద్ధారాం, కోశాధికారి ఇబ్రహీం, సహాయ కార్యదర్శులు డేనియల్,



నాగ్‌శెట్టి, మోహన్ రాథోడ్, ఈసీ సభ్యులు ప్రశాంత్, చోటు, టీఆర్ఎస్ నాయకులు మాణిక్యం ముదిరాజ్, సంగమేష్ చారి, శివరాజ్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు



**ఎండపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**

ఎండపల్లి మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కామళ్ల మహేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వలు, రికార్డులు, విక్రయ బిల్లులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, ప్రతి విక్రయానికి రశీదు ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యాభై ఏండ్ల విమలక్క ప్రజా సాంస్కృతిక ప్రస్థానం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

: హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళ్యాణమండపంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో 'యాభై ఏండ్ల విమలక్క ప్రస్థానం--50 గంటల ప్రజా కళా జాతర' నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా విమలక్క ప్రజా ఉద్యమాలు, సాంస్కృతిక రంగంలో కొనసాగించిన ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా కళారూపాలు, పాటల ద్వారా చైతన్యం తీసుకురావడంలో కళా జాతరలు కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, మేధావులు, అరుణోదయ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధుల క్షేమ సాధికారతపై వ్యాసరచన పోటీ



**రాజపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**

వృద్ధుల క్షేమ, సాధికారత వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో రఘునాథపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఎంఈఓ, హెచ్‌ఎం మనోజ కుమార్ సహకారంతో 'తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది?' అనే అంశంపై పోటీ నిర్వహించారు. పోటీలో బీతోజు మహేష్ (10-బి) ప్రథమ, చాగంటి సాయి వర్షిత (10-ఏ) ద్వితీయ, పొట్టబత్తిని కృష్ణ (10-ఏ) తృతీయ స్థానాలు సాధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివరామకృష్ణ, తెలుగు పండితులు శ్రీహరి, స్వప్న, మండల టీఏఎస్‌ఏ ఉపాధ్యక్షుడు మిట్ట అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి పెండెం సుదర్శన్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. పూర్తి షెడ్యూల్ ఖరారు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. రాబోయే అక్టోబర్ 3న ఆయన హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించనున్నట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఇప్పటికే ఖరారైంది. అక్టోబర్ 3న రాత్రికి నగరానికి చేరుకోనున్న ఆయన ప్రఖ్యాత కాకతీయ హోటల్‌లో బస చేయనున్నారు. పర్యటనలో భాగంగా మరునాడు ఉదయం తూప్రాన్, కరీంనగర్ ప్రాంతాల్లో నిర్వహించనున్న పలు ప్రత్యేక కార్యక్రమాల్లో ఆయన ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతోనూ సమావేశమయ్యే అవకాశం ఉంది. నిర్దేశిత కార్యక్రమాలన్నీ ముగిసిన అనంతరం, సాయంత్రం బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా ఢిల్లీకి తిరుగుపయనం కానున్నారు.

## ఎక్లాస్‌పూర్‌లో భూముల రీ-సర్వేపై అవగాహన సదస్సు




**పెద్దపల్లి, సెప్టెంబర్, 29(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**

అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్‌లో సర్పంచ్ జూపాక మమత, శ్రీనివాస్ అధ్యక్షతన భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహసీల్దార్ పడాల ప్రసాద్ హాజరై, రీ-సర్వేతో భూముల హద్దులు, హక్కులపై స్పష్టత ఏర్పడి భవిష్యత్ భూ వివాదాలు తగ్గుతాయని తెలిపారు. రైతులు అధికారులకు సహకరించి రీ-సర్వేను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లగిశెట్టి రాకేష్, ఆర్‌ఐ గుంట రమేష్, వీఆర్‌ఓ నంది శ్రీనివాస్, సర్వే అధికారులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) అండగా నిలుస్తుందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం విలాసాగర్‌లో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ముంజాల మల్లమ్మ, అడ్డూరి అంజలికి చెక్కులను అందజేశారు. వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్‌ఎఫ్ సాయాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కేడీసీసీ వైస్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమీక్ష సమావేశం.



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎఫ్ ఎల్ ఎన్ మండలస్థాయి సమీక్ష సమావేశం మండల విద్యాధికారి బండారి మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత నెలలో తీసుకున్న నిర్ణయాలు ఎంత మేరకు సాధించడం జరిగిందో పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు వివరించారు. వచ్చేనెల వరకు ఎంత మేరకు ప్రగతి సాధిస్తారో కూడా తెలిపారు. మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ ప్రతి పిల్లవానికి మిడ్లైన్ టెస్ట్ వరకు తెలుగులో అదేవిధంగా ఇంగ్లీషులో ధారాళంగా చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా చూడగలరని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల వారీగా ఇచ్చిన నివేదికను మండల స్థాయిలో తయారుచేసి జిల్లాకి పంపించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్న, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడిని సందర్శించిన ఎంపీడీవో, సర్పంచ్

**డిండి సెప్టెంబర్ 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**





డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీలను గ్రామ సర్పంచి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో వేజన్న సందర్శించారు. పాఠశాల పరిసరాలను, మౌలిక వస తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులతో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి పై చర్చించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి చదువుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రావణ్, వెంకటేష్, కళావతమ్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

: దివంగత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యురాలు పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుటుంబ యోగక్షేమాలు, పిల్లల చదువుల గురించి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. త్వరలో నియోజక వర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌పీఆర్‌డీ ఇండియా నాయకులు కోరారు. ఈ మేరకు వరంగల్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎఫ్‌ఆర్‌ఓ అనిరుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులకు చట్టబద్ధంగా లభించాల్సిన ఉద్యోగ అవకాశాల కోసం పెండింగ్ బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను సేకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు, జిల్లా కార్యదర్శి శ్రీశైలం, హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి చివరి బిల్లు కోసం లబ్ధిదారుడి ఆవేదన

**జగిత్యాల/బుగ్గారం, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



బుగ్గారం మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి చివరి బిల్లు మంజూరుకు అధికారులు సహకరించడం లేదని లబ్ధిదారుడు ఎండీ రఫీక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మంత్రి చేతుల మీదుగా ఇంటిని ప్రారంభించినట్లు తెలిపారు. ఇంట్లో నల్లాలు ఏర్పాటు చేయలేదనే కారణంతో చివరి బిల్లు మంజూరుకు గ్రామ కార్యదర్శి సహకరించడం లేదని రఫీక్ ఆరోపించారు. సమస్యపై సంబంధిత ఏఈని సంప్రదించి నప్పటికీ స్పందన లేదని తెలిపారు. అధికారులు స్పందించి చివరి బిల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

### శంకరపట్నంలో సీఎం చిత్రపట దహనం



**శంకరపట్నం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**

ఢిల్లీ కాంక్లేవ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శంకరపట్నం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దొంగల రాములు, కొయ్యడ అశోక్, నిమ్మశెట్టి సంపత్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కనకం కుమార్, కూనారపు శ్రీనాథ్, కాంతాల రాజిరెడ్డి, వద్దకొండ రాజేందర్, గూళ్ల రాజు, గొల్లిపెల్లి వెంకటేష్, భూపతి రవి, బొజ్జ కుమార్, మద్ది సాయితేజ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## 'ప్యారడైజ్' సినిమా వీక్షించిన ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**

కోరుట్ల కిన్నెర థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న 'ప్యారడైజ్' సినిమాను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వీక్షించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మదన్‌రావు కుటుంబానికి వార్డు సభ్యుడి ఆర్థిక సాయం



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కనగర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వర్కూటి మదన్‌రావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి 6వ వార్డు సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ బండి రాజు మంగళవారం రూ. 3 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బండి రాజు మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తనవంతు సహాయం అందిస్తూ అండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో పర్లపల్లి సుధాకర్, కనకయ్య, కాలువ శ్రీనివాస్, పర్లపల్లి రవీందర్, రాఘవులు, శ్రీధర్, కాలువ రవీందర్, పర్లపల్లి ఐలయ్య, రామస్వామి, కాలువ శ్రీకాంత్, బండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మదన్‌రావు కుటుంబ సభ్యులు బండి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు పోస్టర్‌ను హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణయ్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ బండ నరేందర్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఆర్టీఐ చట్టం ప్రాధాన్యత, ప్రజలు సమాచారాన్ని పొందే విధానంపై సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు తిరగమాళ్ళ నాగార్జున. రాజపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు రవి. గొడిశాల గ్రామ శాఖ అధ్యక్షులు రాజ్ కుమార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



**హుస్నాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ఆర్.సి)**
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. వార్డులో గులాబీ, చామంతి, బొడ్డు మల్లె, జామ, నిమ్మ, మందార తదితర మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పచ్చదనాన్ని పెంచి ప్రకృతిని కాపాడేందుకు ప్రజలు పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.

## మునుగోడులో సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి





**మునుగోడు, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మునుగోడు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం ఉదయం పర్యటించారు. మహిళల నుంచి సమస్యలను తెలుసుకున్న ఆయన, మురుగునీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మెరుగైన డ్రైనేజీ కోసం భౌగోళిక స్థాయిలను పరిశీలించి మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని సూచించారు. డ్రైనేజీ, చెత్త సేకరణ, డంపింగ్‌యార్డు, చిట్యాల రోడ్డులోని మహాప్రస్థానంలో మౌలిక వసతులపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన బుల్లెట్‌పై పట్టణంలో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంతర్గాంలో సీఈసీ దిష్టిబొమ్మ దహనం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు, డీసీసీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ ఆదేశాల మేరకు అంతర్గాం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం టిటిఎస్ చౌరస్తాలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి మండల అధ్యక్షుడు సింగం కిరణ్‌కుమార్‌గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్ మాట్లాడుతూ ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొలిపాక చంద్రారెడ్డి, గుంట బాపు,



ధారవేణి సాయి, మాజీ వైస్ ఎంపీపీలు కొదురుపాక పవన్, ఆవుల గోపాల్, మాజీ ఎంపీటీసీ బొడ్డు లింగమూర్తి, బీసీ సెల్ అధ్యక్షుడు బరపాటి శ్రీను, నాయకులు శ్యామ్, ధారవేణి ప్రశాంత్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లశెట్టి రాకేష్, ఉప సర్పంచులు కొండ మహేష్, గుమ్ముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో పోషక మాస వారోత్సవాలు

**మల్లాపూర్, సెప్టెంబర్ 27 (తెలంగాణ వాణి):**
ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషక మాస వారోత్సవాలు నిర్వహించారు. ఎంపీడీవో అలవాల శ్రీకాంత్ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభారాణి సమయానికి పోషకాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన మేరకు వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్, పంచాయతీ కార్యదర్శి మురళి, హెల్త్ సబ్‌సెంటర్ అధికారి నిర్మల, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఆమెటి



శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి, నాయకులు సామల శ్రీధర్, హనుమాన్ల అభిలాష్, సుద్దాల రాజం, ఆశా వర్కర్లు సుజాత, వనిత, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో బీజేపీ ఓబీసీ సేవా కార్యక్రమాలు



**గుమ్మడిదల, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలోని సేవా ఆశ్రమంలో బీజేపీ ఓబీసీ ఆధ్వర్యంలో మంగళవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు మధ్యాహ్న భోజనం, పండ్లు పంపిణీ చేసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ వృద్ధుల ఆశీస్సులు కోరారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రమన్‌సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు యన్. అశోక్‌కుమార్ సగనాకర్, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీలు ప్రారంభం



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు మైత్రి మైదానంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు లభిస్తాయని అన్నారు. నియోజకవర్గాన్ని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉచిత శిక్షణ, పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలకు అన్ని వసతులు కల్పించి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు నర్రా బిక్షపతి, కుమార్‌గౌడ్, శివారెడ్డి, వెంకటేష్, అశోక్, శంకర్, రాజు, రాజన్‌సింగ్, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోజన్ కొత్తూరు గ్రామపంచాయతీని సందర్శించిన డీఎల్‌పీవో.



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కోజన్ కొత్తూరు గ్రామపంచాయతీని మెట్ పల్లి డివిజనల్ పంచాయతీ అధికారి రాజేంద్ర ప్రసాద్ సందర్శించిగ్రామపంచాయతీలోని వివిధ రికార్డులను పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన "స్వచ్ఛతా సే సమృద్ధి" "కబాడ్ సే కళా" ప్రదర్శనలను సందర్శించారు. వృథాగా భావించే వస్తువులను విద్యార్థులు కళాత్మకంగా, ఉపయోగకరమైన వస్తువులుగా రూపొందించిన తీరును డీఎల్‌పీవో అభినందించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలోని అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో నూతన బోర్లు వేయాలని, వీధి దీపాల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. సీఎస్‌ఆర్ నిధులతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మెషీన్లు, టిప్పర్లను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. వారానికి ఒకసారి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్, పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డి, డీఈలు కృష్ణవేణి, వెంకటరమణ, చరణ్‌సింగ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చీమలకుంట అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**దేవరకొండ సెప్టెంబర్ 29( తెలంగాణ వాణి ప్రతినిధి)**
పోషణ మాసంలో భాగంగా మంగళవారం దేవరకొండ మండలశీ చీమలకుంటతండ, అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాత్లావత్ టిక్కు రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని అంగన్వాడి కేంద్రంలో అందించే ఆరోగ్య లక్ష్మీ భోజనం తీసుకోవాలని గ్రామాలలో లభించే ఆకుకూరలు కూరగాయలు కరేపాకు, మునగాకు, తీసుకోవడం వల్ల ఆరోగ్యశీగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా సూపర్వైజర్ డి. చిట్టెమ్మ మాట్లాడుతూ శిశు పోషణ తల్లిపాల ప్రాముఖ్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుధ్యం, మొదలగు అంశాల గురించి తెలియపరచడమైనది, అంగన్వాడీ టీచర్స్ గృహ సందర్శన ద్వారా తల్లులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొర్ర భాస్కర్, గ్రామ పెద్దలు, తల్లులు, అంగన్వాడీ టీచర్స్ కొర్ర కైక, కొర్ర విజయ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసన్న వేడుకల్లో తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో సుధా ఆది శిరీష దంపతుల కుమారుడు వేదాంత్ మురారి అన్నప్రసన్న వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకర వంశీ, గొడ్ల రవి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్రెలు మృతి చెందిన బాధిత రైతును పరామర్శించిన ప్రభుత్వ విప్



**బీబీనగర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి)**
: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్--ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో రైలు ఢీకొని సుమారు 600 గొర్రెలు మృతి చెందాయి. కుక్కలు, అడవి పందుల బెదిరింపుతో గొర్రెల మంద రైల్వే ట్రాక్‌పైకి రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. దీంతో గొర్రెల యజమాని కిష్టయ్యకు సుమారు రూ.20 లక్షల నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకుని బాధిత రైతును పరామర్శించారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భాస్కర్‌రావుతో ఫోన్‌లో మాట్లాడి పంచనామా నిర్వహించి నష్టాన్ని అంచనా వేయాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాజపేట మండలంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటన



**రాజపేట, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సింగారం గ్రామంలో ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొత్తజాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, పాముకుంటలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజపేట రైతు వేదికలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం పీఏసీఎస్ మహాజన సభలో పాల్గొని రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా సహకార సంఘాలు పనిచేయాలని సూచించారు. అక్రమ ఇసుక దందాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ తండ్రి గడీల కుమార్‌గౌడ్ ఇటీవల మృతి చెందడంతో బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి ఇస్నాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమార్‌గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుమార్‌గౌడ్ నివాసానికి వెళ్లి, ఇటీవల మృతి చెందిన ఆయన తండ్రి గడీల ఈశ్వరయ్యగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరాజ్ ఖాన్, శ్రీకాంత్ యాదవ్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు వెంకటేష్, అంజనేయులు, కో-ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తంగి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్, బండ రాజు, జగన్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## మార్బుల్, టైల్స్ ఫిట్టింగ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

**ధర్మారం, సెప్టెంబర్ 29 (తెలంగాణ వాణి):**
ధర్మారం, ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన మార్బుల్, టైల్స్ ఫిట్టింగ్ వర్కర్లు మంగళవారం సమావేశమై 'మక్రాన గ్రానైట్ మార్బుల్, టైల్స్ ఫిట్టింగ్ వర్కర్స్ అసోసియేషన్'ను ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోతు శివ (బంజేరుపల్లి), ఉపాధ్యక్షుడిగా గాజన వేణిసాగర్ (పాతగూడూర్), ప్రధాన కార్యదర్శిగా కాంపెల్లి మహేందర్ (గుల్లకోట), సంయుక్త కార్యదర్శిగా పుప్పాల ఆంజనేయులు (నర్సింగాపూర్), కోశాధికారిగా తనుగుల రాజశేఖర్ (అంబారిపేట), ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా కమ్మం వెంకటేశ్ (పాతగూడూర్) ఎన్నికయ్యారు. మూడు మండలాల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు.



# ఓటీటీలోకి కార్తీ 'సర్దార్ 2'.. మూడు వారాల్లోనే డిజిటల్ ఎంట్రీ!

తమిళ హీరో కార్తీ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్ 2' ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమైంది. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా.. కార్తీ కెరీర్‌లో విజయవంతమైన చిత్రాల్లో ఒకటైన 'సర్దార్'కు కొనసాగింపుగా రూపొందింది. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ సీక్వెల్ మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మిశ్రమ స్పందనే లభించింది. ఇప్పుడు థియేట్రికల్ రన్ ముగించుకుని డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'సర్దార్ 2' అక్టోబర్ 1 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ముఖ్యంగా ఈ సినిమా థియేటర్లలో సెప్టెంబర్ 10న విడుదల కాగా.. కేవలం మూడు వారాల్లోనే ఓటీటీలోకి వస్తుండటం గమనార్హం. అంతేకాదు.. ఓటీటీ విడుదలను కేవలం తమిళానికి మాత్రమే పరిమితం చేయకుండా పలు భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులు ఈ సినిమాను వీక్షించవచ్చు. థియేటర్లలో మిస్ అయిన వారికి, మరోసారి సినిమాను చూడాలనుకునే కార్తీ అభిమానులకు ఇది మంచి అవకాశం కానుంది. 'సర్దార్ 2'లో కార్తీ మరోసారి విభిన్నమైన పాత్రల్లో కనిపించారు. ఈ సినిమాలో ఆయన తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. రా ఏజెంట్ చంద్రబోస్ అలియాస్ సర్దార్ పాత్రలో ఒక వైపు కనిపిస్తే.. మరోవైపు ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా నటించారు. ఈ రెండు పాత్రల మధ్య ఉండే వ్యత్యాసం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ కథానాయికలుగా నటించగా.. ఎస్.జే. సూర్య ప్రతినాయకుడి పాత్రలో కనిపించారు. స్పై యాక్షన్ అంశాలతో పాటు భారీ యాక్షన్ సన్నివేశాలతో సినిమాను తెరకెక్కించారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఎస్. లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా ఈ చిత్రాన్ని నిర్మించారు. సామ్ సీఎస్ సంగీతం అందించగా.. జార్జ్ సి. విలియమ్స్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. విజయ్ వేలుకుట్టి ఎడిటింగ్ చేశారు. తెలుగులో ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ విడుదల చేసింది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఫలితం అందుకోలేకపోయిన 'సర్దార్ 2'.. ఓటీటీలో మాత్రం ఎలాంటి స్పందనను అందుకుంటుందో చూడాలి. ముఖ్యంగా బహుభాషల్లో స్ట్రీమింగ్ కావడంతో డిజిటల్ ప్రేక్షకుల్లో సినిమాపై మరోసారి ఆసక్తి ఏర్పడే అవకాశం ఉంది.

# మండాడి రికార్డ్ మైల్ స్టోన్.. స్టార్ హీరోకు ధీటుగా దూసుకెళ్తున్న సూరి




టాలీవుడ్ యాక్టర్ సుహాస్, తమిళ నటుడు సూరి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మండాడి సుహాస్ కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ మూవీని సెల్ఫీ ఫేం మతిమారన్ పుగళేంది డైరెక్ట్ చేశాడు. రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన మండాడి సూరి కెరీర్‌లో గ్లోబల్‌వైడ్‌గా రూ.100 కోట్ల గ్రాస్ సాధించిన తొలి సినిమాగా నిలిచింది. మండాడి తెలుగు వెర్షన్ కూడా కమర్షియల్ సక్సెస్ అందుకుంది. సూరి సొంత రాష్ట్రం తమిళనాడులో బాక్సాఫీస్ వద్ద రూ.80 కోట్లు వసూలుచేసిన ఈ మూవీ రూ.100 కోట్ల మైల్ స్టోన్ దిశగా ముందుకెళ్తోంది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలే ఈ మార్క్‌ను చేరుకుంటాయి. ఒకవేళ మూడంకెల డిజిట్‌ను దాటుకుందంటే సూరి కెరీర్‌లో ఇదొక హిస్టారికల్ అఛీవ్‌మెంట్‌గా నిలిచిపోనుంది. తీర ప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ మూవీలో సుహాస్ సాట్టపులి రోల్‌లో నటించాడు. మహిమా నంబియార్ కీలక పాత్రలో నటించగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించగా.. ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ తెరకెక్కించింది. మరి రాబోయే రోజుల్లో మండాడి బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

# నెట్‌ఫ్లిక్స్‌లోకి అడుగుపెడుతున్న చిరంజీవి..
## సినిమాతో కాకుండా సరికొత్త పాడ్‌కాస్ట్‌తో సందడి



మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు మరో ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. దశాబ్దాలుగా తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన చిరంజీవి.. ఇప్పుడు డిజిటల్ వేదికపై సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ కోసం ఆయన ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేయనున్నారనే వార్తలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. చిరంజీవి ప్రధానంగా సినిమాల్లోనే కనిపిస్తుంటారు. అయితే ఈసారి సినిమాకు భిన్నంగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ద్వారా తన వ్యక్తిగత, సినీ జీవితంలోని అనుభవాలను ప్రేక్షకులతో నేరుగా పంచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి చిరంజీవితో ఓ డాక్యుమెంటరీ రూపొందించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు సమాచారం. అయితే తన జీవిత ప్రయాణం, సినీ అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్లు, విజయాలు, మరచిపోలేని సంఘటనల గురించి మరింత స్వేచ్ఛగా మాట్లాడేందుకు పాడ్‌కాస్ట్ రూపం సరైనదని చిరంజీవి భావించినట్లు కథనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రముఖులు తమ జీవిత విశేషాలను సంభాషణల రూపంలో ప్రేక్షకులతో పంచుకునే కార్యక్రమాలకు మంచి ఆదరణ ఉండటంతో ఈ విధానాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ పాడ్‌కాస్ట్‌లో చిరంజీవి తన కెరీర్‌లోని ఎన్నో ఆసక్తికరమైన విషయాలను గుర్తు చేసుకునే అవకాశం ఉంది. నటుడిగా ఎదిగిన తొలి రోజుల నుంచి స్టార్‌గా మారిన ప్రయాణం, సినీ రంగంలో ఎదురైన సవాళ్లు, కీలక మలుపులు, విజయాలు, తనకు ప్రత్యేకమైన సినిమాలు, మరచిపోలేని అనుభవాలు వంటి అంశాలపై ఆయన మాట్లాడనున్నట్లు సమాచారం. అంతేకాదు.. ఇన్నేళ్ల సినీ ప్రయాణంలో తనకు ఎదురైన వ్యక్తిగత అనుభవాలు, పరిశ్రమలో మారిన పరిస్థితులు, తన ఆలోచనా విధానం వంటి విషయాలను కూడా చిరంజీవి పంచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో సాధారణంగా ఇంటర్వ్యూల్లో చెప్పని ఎన్నో విషయాలు ఈ కార్యక్రమం ద్వారా బయటకు రావచ్చనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.ఈ కార్యక్రమానికి మరో ప్రత్యేకత కూడా ఉన్నట్లు సమాచారం. చిరంజీవి కుమార్తె, నిర్మాత సుష్మిత కొణిదెల ఈ పాడ్‌కాస్ట్‌ను నిర్మించనున్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. అదే నిజమైతే తండ్రి చిరంజీవి కోసం ఆమె నిర్మాణ బాధ్యతలు చేపట్టే మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుగా ఇది నిలవనుంది.అయితే ఈ పాడ్‌కాస్ట్‌కు సంబంధించి నెట్‌ఫ్లిక్స్ లేదా చిరంజీవి కుటుంబం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అధికారికంగా ధృవీకరణ వచ్చిన తర్వాత కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎన్ని భాగాలు ఉంటాయి, ఎలాంటి అంశాలపై చిరంజీవి మాట్లాడనున్నారు వంటి విషయాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# బాలయ్య తర్వాత ప్రభాస్.. ఈ సారి బాహుబలి వార్ సీన్‌తో ఇరాన్ వార్నింగ్..!

తెలుగు సినిమా సత్తా మరోసారి అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వచ్చింది. అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ దౌత్య కార్యాలయాలు తమ సోషల్ మీడియా పోస్టులకు తెలుగు సినిమాల్లోని యాక్షన్ సన్నివేశాలను ఉపయోగించడం ఆసక్తికరంగా మారింది. తాజాగా హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సులేట్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'బాహుబలి: ది బిగినింగ్'లోని ప్రముఖ యుద్ధ సన్నివేశాన్ని షేర్ చేసింది.ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి'లో ప్రభాస్ పోషించిన అమరేంద్ర బాహుబలి కాలకేయుల సైన్యంతో తలపడే సన్నివేశాన్ని ఇరాన్ కాన్సులేట్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకుంది. ఈ వీడియోకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో చేసిన వ్యాఖ్యలను జోడించింది. "మేము తలవంచం.. మోకరిల్లం" అనే పెజెష్కియాన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాలకేయులను ఎదుర్కొన్న బాహుబలిలాగే తమ దేశం కోసం తాము కూడా త్యాగానికి సిద్ధంగా ఉన్నామని సందేశంలో పేర్కొంది. ఈ విధంగా ఒక అంతర్జాతీయ రాజకీయ అంశానికి 'బాహుబలి' యుద్ధ సన్నివేశాన్ని ప్రతీకగా ఉపయోగించడం సోషల్ మీడియాలో విపరీతమైన దృష్టిని ఆకర్షిస్తోంది. ఇరాన్ దౌత్య సంస్థలు తెలుగు సినిమాలను సోషల్ మీడియా సందేశాల్లో ఉపయోగించడం ఇదే తొలిసారి కాదు. కొద్ది రోజుల క్రితం జింబాబ్వేలోని ఇరాన్ రాయబార కార్యాలయం నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రంలోని యాక్షన్ సన్నివేశాన్ని షేర్ చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఐక్యరాజ్యసమితి వేదికగా ఇరాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ వీడియోను పోస్ట్ చేసింది. ఇరాన్‌ను అంత సులభంగా ఎదుర్కోలేరనే భావనను వ్యక్తం చేస్తూ ఆ పోస్ట్‌లో వ్యాఖ్యలు చేసింది. అయితే ఆ పోస్టులో 'భగవంత్ కేసరి'ని బాలీవుడ్ సినిమాగా పేర్కొనడం మాత్రం చర్చకు దారితీసింది. నిజానికి ఇది తెలుగు సినిమా కావడంతో భారతీయ నెటిజన్లు ఈ విషయాన్ని గుర్తుచేస్తూ కామెంట్లు చేశారు.ఇప్పుడు అదే తరహాలో మరోసారి తెలుగు సినిమా నుంచి ప్రభాస్ 'బాహుబలి'ని ఇరాన్ దౌత్య సంస్థ ఎంచుకోవడంతో తెలుగు సినిమా అభిమానులు ఆసక్తిగా స్పందిస్తున్నారు.'బాహుబలి' యుద్ధ సన్నివేశాన్ని ఇరాన్ తన రాజకీయ సందేశానికి ఉపయోగించడం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అంతర్జాతీయ దౌత్య సందేశంలో భారతీయ సినిమా, అందులోనూ తెలుగు సినిమాకు చెందిన సన్నివేశాన్ని ఉపయోగించడం ఆసక్తికర పరిణామంగా పలువురు పేర్కొంటున్నారు.

# ఆకలి ముందు అన్నీ ఓడిపోతాయి రా.. జరీనా వహబ్ గ్లింప్స్‌తో హైప్ పెంచేస్తున్న పూరీ టీం



టాలీవుడ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీ 'స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్' ఒక్క వాన పడితే కాకుల్లా చెట్ల కింద దాక్కునే జీవితాలు మావి అలాంటి మా బతుకులతో ఆడితే నేనెందుకు వదులుతా అంటూ ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ నెట్టింట హైప్ పెంచేస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి జరీనా వహబ్ గ్లింప్స్‌ను షేర్ చేసింది పూరీ టీం. నాంపల్లి స్టేషన్‌కు వెళ్లి ట్రైన్ కింద తలపెట్టి చచ్చిపోదామనుకున్నాను. కానీ ధైర్యం సరిపోలేదు. ఈ ఆకలి ముందు అన్నీ ఓడిపోతాయి రా.. సిగ్గు, లజ్జా, మానం, మర్యాద అన్నీ మంటకలిసిపోతాయి. కానీ బేటా ఆకలితో ప్రాణాలు తోడేస్తుంటే నాకు తెలియకుండానే నా చేతులు అడుక్కోవడం మొదలుపెట్టాయి.. అంటూ జరీనా వహబ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. పూరీ మార్క్ డైలాగ్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రానికి రమీ సంగీతం అందిస్తున్నాడు. ఛార్మి కౌర్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జె.బి. మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, జె.బి. నారాయణరావు కొండ్రోళ్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీ విజయ్ సేతుపతికి జోడీగా సంయుక్తా మీనన్ నటిస్తుండగా.. టబు, దునియా విజయ్, బ్రహ్మాజీ, వి.టి.వి. గణేష్, విష్ణు రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com